ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
22-11-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 77| పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## కేటీఆర్‌ను జైలుకు పంపిస్తా..

### రేవంత్‌రెడ్డి నోట సంచలన వ్యాఖ్యలు

2 లో

లగచర్ల కుట్ర వెనుక ఉన్నవారితో కూడా ఉచలు లెక్కబెట్టిస్తానని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కేటీఆర్‌ను కుట్రదారుగా సీఎం అభివర్ణించారు. ఆయన కుట్రలను గమనిస్తునానమని తెలిపారు. త్వరలోనే ఊచలు లెక్కబెట్టాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు.

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 21:**

తెలంగాణలో రాజకీయాలు మరింత రంజుగా మారుతున్నాయి. లగచర్ల ఘటన తర్వాత అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది.తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. మొన్నటి వరకు రైతు రుణమాఫీ, తర్వాత మూసీ ప్రక్షాళనపై ఇరుపక్షాలు రాజకీయం చేశాయి. ఇప్పుడు లగచర్ల ఘటనపై అధికార, విపక్షాల మధ్య పొలిటకల్ వార్ నడుస్తోంది. లగచర్లలో రైతులను ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేయిస్తోందని బీఆర్ఎస్ నాయకులు రేవంత్ సర్కార్‌పై ఆరోపణలు చేస్తున్నారు. ఇక అధికారులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయకుండా ముద్దు పెట్టుకుంటామని బీఆర్ఎస్‌కు దీటుగా బదులిస్తున్నారు అధికార పార్టీ మంత్రులు, నేతలు. తాజాగా ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా స్పందించారు. లగచర్ల కుట్ర వెనుక ఉన్నవారితో కూడా ఉచలు లెక్కబెట్టిస్తానని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. వేములవాడ పర్యటనలో భాగంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.


## నా అదృష్టం



### కోటి దీపోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ మైదానంలో ఎన్టీవీభక్తి టీవీ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహిస్తున్న కోటి దీపోత్సవ కార్యక్రమానికి గురువారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశిష్ట అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ బేగంపేట ఎయిర్పోర్టుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేరుకున్నారు. రాష్ట్రతికి గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఘన స్వాగతం పలికారు. అలాగే బీజేపీ కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, నిర్వాహకులు రాష్ట్రపతికి పూల గుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతితోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోటి దీపోత్సవ వేడుకలో జ్యోతి ప్రజ్వలన చేశారు. కోటి దీపోత్సవంలో పూరీ జగన్నాథునికి రాష్ట్రపతి ముర్ము ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామికి రాష్ట్రపతి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలి కార్తీక దీపాన్ని రాష్ట్రపతి ముర్ము వెలిగించారు. కోటి దీపోత్సవంలో పాల్గొన్న సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. దీపాలతో ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభించడం మన సంప్రదాయమని ద్రౌపది ముర్ము అన్నారు. కోటి దీపోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని పూజిస్తారన్నారు. అసత్యంపై సత్యం గెలిచిన పండగ అని అన్నారు. తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటి దీపోత్సవం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని వ్యాఖ్యానించారు.

## నాకు అధికారం సీఎం కుర్చీ కొత్తకాదు



- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం
- ప్రజలు నమ్మకంతో గెలిపించారు
- వాట్సాప్ ద్వారా త్వరలో 150 సేవలు అందుబాటులోకి
- వాట్సాప్ లో మెసేజ్ పెట్టగానే రైతుల నుండి ధాన్యం కొనుగోలు
- రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉంటే చాలు దీపం2 పథకానికి అర్హులే
- శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటాం
- క్షేత్రస్థాయిలో త్వరలోనే ప్రజలతో ముఖాముఖి
- గత ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వంలో గాడినపెడుతున్నాం
- శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**జయభేరి, అమరావతి:**

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం. పేదల ఆదాయం పెరగాలి..ఖర్చులు తగ్గాలి. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలే ధ్యేయంగా పని చేస్తాం. సూపర్6, మేనిఫెస్టో హామీలను అమలు చేస్తూ ముందుకెళ్తున్నాం. సంక్షేమం ప్రారంభమైంది టీడీపీ ఆవిర్భావంతోనే. ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ ఉండాలనేది ఎన్టీఆర్ ఇచ్చిన నినాదం. ఎన్టీఆర్ రూ.2 లకే కిలో బియ్యం ప్రవేశపెట్టారు...అది ఇప్పుడు దేశం మొత్తం అమలైంది. పేదలకు పింఛను రూ.30లతో ప్రారంభించారు. రైతులను ఆదుకునేందుకు రూ.50 లకే హార్స్ పవర్ విద్యుత్ అందించాం. పేదలు ఉండాల్సింది గుడిసెల్లో కాదు...పక్కా ఇళ్లని ఆలోచించి ఇళ్లు కట్టించారు. సగం ధరకే జనతా వస్త్రాల పంపిణీ చేశారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. 162 రోజుల కూటమి పాలనపై సీఎం చంద్రబాబు శాసనసభలో ప్రసంగించారు.

**అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారు**

ఏపీకి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఎన్నికలు, ప్రజాతీర్పు కొత్తకాదు. కానీ మొన్నటి ఎన్నికల్లో ప్రజల్లో వచ్చిన చైతన్యం తిరుగుబాటుగా చెప్పాలి. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పుడు ఎంతటి సునామీ సృష్టించిందో మొన్నటి ఎన్నికలు కూడా అంతే ప్రభంజనం సృష్టించాయి. ప్రజలు నమ్మకంతో, బాధ్యతతో రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే గట్టి సంకల్పంతో తీర్పునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలి...వారి అంచనాలు అందుకునేలా పని చేయాల్సి బాధ్యత ఉంది. ఏపీ చరిత్రలో ఏ నేతకు దక్కని గౌరవం నాకు దక్కింది. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా,

...మిగతాది 2 లో



## న్యూయార్క్ లో గౌతం అదానీపై అరెస్టు వారెంట్ జారీ!

**జయభేరి, న్యూయార్క్, నవంబర్ 21 :**

265 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,029 కోట్లు) లంచం తీసుకున్నారనే ఆరోపణలపై న్యూయార్క్ లోని గ్రాండ్ జ్యూరీ వ్యాపార దిగ్గజం, మరో ఏడుగురిపై బుధవారం అభియోగాలు మోపిన తర్వాత, గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీలకు యునైటెడ్ స్టేట్స్ లో అరెస్ట్ వారెంట్లు జారీ చేసినట్లు రాయిటర్స్ నివేదిక (నవంబర్ 20) పేర్కొంది.న్యాయ

...మిగతాది 2 లో

## భారత్ కు ఆర్థిక నేరగాళ్లు


### బ్రిటన్ తో మోడీ చర్చలు



**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్21:**

ప్రస్తుతం నరేంద్ర మోడీ జీ 20 సదస్సులో ఉన్నారు.. బ్రెజిల్ లో జరుగుతున్న ఈ సదస్సులో ప్రధాని ప్రపంచాధినేతలను కలిశారు. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్మార్టర్ తో భేటీ అయ్యారు.. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్మార్టర్ తో భేటీ లో వ్యాపార అంశాలను తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక నేరగాళ్లపై అప్పగింతపై మాట్లాడారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీని అప్పగించాలని కోరారు. దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని స్మార్టర్ దృష్టికి తీసుకువచ్చారు.. అయితే వారిని చాలా కాలంగా స్వదేశానికి తీసుకురావడానికి భారత్ అనేక ప్రయత్నాలు చేస్తోంది. న్యాయపరమైన లొసుగల వల్ల వాళ్లు కొంతకాలంగా అక్కడే ఉండిపోతున్నారు. అయితే ఈసారి వాటిపై నరేంద్ర మోడీ మరింతగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. జీ - 20 సదస్సులో ఇదే విషయాన్ని మోడీ స్పష్టం చేశారు. " ఆర్థిక నేరగాళ్లను స్వదేశానికి రప్పించడానికి భారత్ కృషి చేస్తోంది. దీనిపై అనేక దేశాలతో చర్చలు జరుపుతోంది. పన్నులు ఎగవేయడం.. మనీలాండరింగ్ కు పాల్పడటం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ బండారి వంటి నేరగాళ్లను సైతం స్వదేశానికి రప్పించడానికి కృషి చేస్తున్నామని" మోడీ పేర్కొన్నారు.. నరేంద్ర మోడీ ప్రస్తావించిన నీరవ్ మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంకు ను మోసం చేశారు. 13వేల కోట్లకు నిండా ముంచారు. 2018 నుంచి ఆయన లండన్ లో

...మిగతాది 2 లో



### చిన్నారులకు గుండెపోట్లు ఎందుకు..

▶▶ మొదటిపేజీ తరువాయి

## కేటీఆర్‌ను జైలుకు పంపిస్తా..

కేటీఆర్‌ను కుట్రదారుగా సీఎం అభివర్ణించారు. ఆయన కుట్రలను గమనిస్తునానమని తెలిపారు. త్వరలోనే ఊచలు లెక్కబెట్టాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్, హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. ఏ పనిచేసినా దానిని తప్పుగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆ ఇద్దరినీ టార్గెట్ చేశారు. బిల్లా, రంగ అంటూ ప్రతీ మీటింగ్‌లో ఇద్దరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. కేటీఆర్‌ను పక్కా ఆధారాలతో అరెస్టు చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీంతో హరీశ్ నోరు కూడా మూత పడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఫార్ములా-1 రేసు కేసులో రూ.55 కోట్లు విదేశీ కంపెనీకి కేటాయించిన కేసులో కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. మరోవైపు తాజాగా జరిగిన లగచర్ల ఘటనలో కూడా కేటీఆర్ పేరే ప్రనముఖంగా వినిపిస్తోంది.కేటీఆర్‌పై కోపంతో ఊగిపోతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పటి వరకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టు గురించి ఎక్కడా మాట్లాడలేదు. కానీ తొలిసారిగా వేములవాడ సభలతో తన మనసులో మాట బయట పెట్టారు. త్వరలోనే కేటీఆర్ ఊచలు లెక్కబెడతారని స్పష్టం చేశారు. ఫార్ములా రేసుతోపాటు, లగచర్ల ఘటన కుట్రదారుగా కేటీఆర్‌పై అభియాగాలు ఉన్నాయి. ఇప్పటికే లగచర్ల ఘటనలో పట్నం మహేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. ఏ2 నిందితుడు సురేష్ కోర్టులో లొంగిపోయాడు. వీరి వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే రేవంత్‌రెడ్డి కేటీఆర్ అరెస్టు గురించి గుట్టు విప్పారని తెలుస్తోంది. అందులో భాగంగా కేటీఆర్‌ను కుట్రదారుగా అభివర్ణించారు.

## సీఎం కుర్చీ కొత్తకాదు

10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా, నవ్యాంధ్రలో ఐదేళ్లు ప్రతిపక్ష నేతగా, రెండో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాను. ప్రజలు కోసం, వారి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న నన్ను 4 దశాబ్ధాలుగా ఆదరించారు. 1978లో ఎమ్మెల్యే అయ్యాను. అప్పటి నుండే ప్రజల కోసం పని చేయడం, అనునిత్యం అధ్యయనంతో నిత్య విద్యార్ధిగా నేర్చుకుని ప్రజలకు న్యాయం చేయాలని ముందుకొచ్చాం. 46 ఏళ్లుగా ఎన్నో పదవులు, కష్టాలు చూశాను...అవమాన పడ్డాను. 24 క్లైమోర్స్ తో దాడి చేస్తే వెంకటేశ్వరస్వామి పునర్జన్మనిచ్చారు. ఇదే సభలో నాపై దారుణంగా మాట్లాడి, మా కుటుంబ సభ్యులను అవమాన పరిచినప్పుడు బాధ, ఆవేదన కలిగాయి. అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. నేను ఏ తప్పూ చేయలేదు...చేయను. అనుక్షణం ప్రజల కోసమే పని చేస్తా. ఇబ్బందులు పెట్టినప్పుడు మరింత మనోధైర్యం పెంచుకుని ఏం చేస్తే ప్రజల రుణం తీర్చుకుంటానో ఆలోచిస్తా. 53 రోజులు నన్ను జైల్లో పెడితే 80 దేశాల్లో తెలుగువారు నా కోసం పోరాటాలు చేయడం జీవితంలో మరచిపోలేను.

## అదానీపై అరెస్టు వారెంట్ జారీ!

శాఖ యొక్క క్రిమినల్ విభాగానికి డిప్యూటీ అసిస్టెంట్ అటార్నీ జనరల్ అయిన లిసా హెచ్ మిల్లర్, అదానీ, అతని సహచరులు భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చి లాభదాయకమైన సౌరశక్తి సరఫరా ఒప్పందాలను "యుఎస్ పెట్టుబడిదారుల ఖర్చుతో అవినీతి, మోసం ద్వారా" పొందేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు.బ్లాక్స్ లా డిక్షనరీ ప్రకారం 'ఇండిక్ట్ మెంట్ అంటే , దశల వారీ ప్రక్రియను అనుసరించి, నేరం మోపబడిన పార్టీపై "అభియోగపత్రం... అధికారిక వ్రాతపూర్వక ఆరోపణ".గ్రాండ్ జ్యూరీ అనేది న్యాయస్థానం యొక్క అధికార పరిధిలో నివసిస్తున్న పౌరుల "ఫెయిర్ క్రాస్‌సెక్షన్" నుండి యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన వ్యక్తులతో కూడిన ప్యానెల్, ఇది కేసును విచారించవచ్చు. ఇది న్యూయార్క్ రాష్ట్రంలో గరిష్టంగా 23 మంది వ్యక్తులను కలిగి ఉంటుంది, సాక్ష్యం వినడానికి కనీసం 16 మంది న్యాయమూర్తులు హాజరు కావాలి. "న్యూయార్క్ స్టేట్‌లో, ఒక వ్యక్తిని గ్రాండ్ జ్యూరీ అభియోగాలు మోపితే తప్ప నేరం కోసం విచారణకు తీసుకురారు."చట్టపరమైన విధానపరమైన డ్రామాలు లేదా చలనచిత్రాలలో చూసే ట్రయల్ జ్యూరీలా కాకుండా, గ్రాండ్ జ్యూరీ యొక్క ఉద్దేశ్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అమాయకత్వం లేదా అపరాధాన్ని నిర్ధారించడం కాదు. ఒక వ్యక్తి "సహేతుకమైన సందేహానికి అతీతంగా" దోషి అని ట్రయల్ జ్యూరీ నిర్ధారించాలి, అయితే ఒక గ్రాండ్ జ్యూరీ తక్కువ ప్రమాణాన్ని కలిగి ఉండాలి. క్రిమినల్ ట్రయల్ ప్రాసెస్‌కి అదనపు దశగా, ట్రయల్‌ని నిర్వహించడానికి అవసరమైన సాక్ష్యం రికార్డులో ఉన్నట్లయితే గ్రాండ్ జ్యూరీ తప్పనిసరిగా నిర్ణయించాలి.గ్రాండ్ జ్యూరీ ప్రొసీడింగ్‌లు కూడా రహస్యంగా జరుగుతాయి, ట్రయల్ ప్రొసీడింగ్‌లు ప్రజలకు తెలుపరు. నేరారోపణను చేయడానికి, కేసు విచారణకు వెళ్లినప్పుడు కాకుండా, న్యాయమూర్తుల మధ్య ఏకగ్రీవ ఒప్పందం అవసరం లేదు. న్యూయార్క్ లో, కనీసం 12 మంది న్యాయమూర్తులు (సాక్ష్యం విన్న 16 నుండి 23 మందిలో) నేరారోపణను జారీ చేయాలా, వద్దా? అనే దానిపై అంగీకారం కుదరాలి. రాయిటర్స్ ప్రకారం, అరెస్టు వారెంట్లను విదేశీ చట్ట అమలు చేసే సంస్థకు అప్పగించాలని ప్రాసిక్యూటర్లు యోచిస్తున్నట్లు తెలిసింది.

## భారత్ కు ఆర్థిక నేరగాళ్లు

ఉంటున్నారు.. అయితే బ్రిటన్ నీరవ్ మోడీని భారతదేశానికి అప్పగించడంలో అనేక రకాలైన న్యాయపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ఇక విజయ్ మాల్యా 9000 కోట్ల బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి 2016లో లండన్ పారిపోయాడు. అతనిపై అరెస్టు వారెంట్లు జారీ అయినప్పటికీ ఇంతవరకు అతడిని ప్రభుత్వం భారత్ కు అప్పగించలేదు.. ఇక ఇటీవల బ్రిటన్ కోర్టు నీరవ్ మోడీ అప్పగింత దరఖాస్తును తోసిపుచ్చింది. కోర్టు తిరస్కరించినప్పటికీ.. అతడిని భారత్ అప్పగించడానికి.. భారత చేసిన అభ్యర్థనను వర్గంలోకి తీసుకుంటామని బ్రిటన్ ప్రభుత్వం చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే న్యాయ ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండడం.. నేరపూరితమైన కేసుల పరిశీలన లో జాప్యం వంటివి ఈ ప్రక్రియను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఇక ఇటీవల బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ నీరవ్ మోడీ, విజయ్ మాల్యా కేసులను ప్రస్తావించారు.." మా దేశంలో ఆర్థిక నేరగాళ్లు ఉండకూడదు. ఆర్థిక నేరగాళ్లకు మా దేశం స్థావరం కాదని" పేర్కొన్నారు. అలాంటి నేరగాళ్లను వారి స్వదేశాలకు పంపించడానికి తాము సహకరిస్తామని అప్పట్లోనే జాన్సన్ ప్రకటించారు. ఆ తర్వాత ఇటలీ ప్రధానమంత్రి జార్జియో మెలోనిని కలిశారు. వాణిజ్యం, పెట్టుబడులు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి వాటి విషయాల్లో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ద్వైపాక్షిత వాణిజ్య విషయంలో కీలక చర్చలు జరిపారు. ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్, ఇటాలియన్ ఇండస్ట్రీస్ ఫర్ ఫెడరేషన్ ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ వంటి వాటి విషయాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తీవ్రవాదానికి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని.. భవిష్యత్తు కాలంలో రెండు దేశాలు సంయుక్తంగా పనిచేయాలని నిర్ణయించారు. సముద్రం, భూతల వ్యాపారాలలో సంయుక్తంగా సహకరించుకోవాలని ఒప్పందానికి వచ్చారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక వ్యాపార భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించారు.

## ఆదానికో న్యాయం.. నాకో న్యాయమా...

■ ఎమ్మెల్సీ కవిత



✍ **జయభేరి, హైదరాబాద్:**

అదానీ వ్యవహారం పై బీఆర్ఎస్ నేత, ఎంఎల్సీ కవిత సంచలన ట్వీట్ చేసారు. బీజేపీ, ప్రధాని మోడీ పై తీవ్ర ఆరోపణలు చేసారు. జైల్ నుంచి విడుదల అయ్యాక తొలిసారి రాజకీయ వ్యాఖ్యలు చేసారామే. ఎన్ని సార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా ?? అని ప్రశ్నించారు. అఖండ భారతంలో అదానికో న్యాయం. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీను అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని ప్రధానిని ప్రశ్నించారు.

# చిన్నారులకు గుండెపోట్లు ఎందుకు..

గుండెపోటు గతంలో వృద్ధుల వ్యాధిగా పరిగణించేవారు. కానీ ఇప్పుడు 10 ఏళ్ల లోపు పిల్లలు హఠాత్తుగా చనిపోతున్నారు. 20 నుంచి 40 ఏళ్ల యువకులు కూడా గుండె పోటు బారిన పడుతున్నారు. ప్రతి ఐదుగురు రోగులలో ఒకరు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఉండటం గమనార్హం.



**అధిక రక్త చక్కెర స్థాయి మీ రక్తనాళాలను దెబ్బతీస్తుందనేది వాస్తవం. క్రమంగా, ధమనులలో కొవ్వు పేరుకుపోయే అవకాశాలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి ఇతర వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ రోజుల్లో అధిక రక్తపోటు సమస్య వృద్ధుల కంటే యువతలోనే ఎక్కువగా కనిపిస్తోంది. అధిక రక్తపోటు కారణంగా, గుండె కండరాలు మందంగా మారుతాయి , అది సరిగ్గా పనిచేయదు. ఇది రక్తనాళాన్ని కూడా దెబ్బతీస్తుంది , ప్రక్రియలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు ఆరోగ్యంగా ఉండవచ్చు. కానీ మీ బరువు అవసరమైన దానికంటే ఎక్కువగా ఉంటే, మీరు మీ అన్ని అవయవాలపై ఎక్కువ పని చేయడానికి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నారు.**

గుండెకు శత్రువులు.. రక్తపోటు, మధుమేహం. కానీ, ఇటీవలి కాలంలో ఈ రెండు సమస్యలూ లేకపోయినా గుండెపోటు బారినపడుతున్నారు చాలామంది. దీనికి ప్రధాన కారణం మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం, వ్యాయామం లేకపోవడం. గత పదేండ్లలో ఆహారపు అలవాట్లు చాలా మారి పోయాయి. తాజా కూరగాయలు, పండ్లు తీసుకొనే అలవాటు తగ్గిపోయింది. డీప్ ఫ్రై చేసిన పదార్థాలు, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ ఆరగించడం ఫ్యాషన్‌గా మారింది. దీనివల్ల బరువు పెరుగుతున్నది. కొలెస్ట్రాల్, షుగర్ స్థాయులూ హద్దుమీరుతున్నాయి. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్‌కు ప్రధాన కారణం.. బరువు పెరగడమే. ఒక వ్యక్తి సాధారణ స్థాయి కంటే ఎక్కువ బరువు ఉన్నాడంటే దాన్ని బీపీ, షుగర్‌లకు ప్రారంభ దశగా భావించాలి. ఊబకాయం హఠాత్తుగా రాదు. బరువు క్రమంగానే పెరుగుతుంది. తొలి దశలోనే నియంత్రించడం ఉత్తమం.శారీరక శ్రమ తగ్గిపోయింది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల చాలామంది గంటల తరబడి కదలకుండా పనిచేస్తున్నారు. సమయాభావం సాకుతో హెల్త్ చెకప్‌లకు దూరం అవుతున్నారు. దీంతో యువతలో బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ స్థాయులు పెరిగిపోతున్నాయి. అంతిమంగా గుండెపోటుకు దారితీస్తున్నాయి.కొన్ని సార్లు మితిమీరిన కసరత్తూ ఓ కారణం కావచ్చు. యువతరం గుండెచుట్టూ కాపుకాసిన శత్రువులు ఇవే..గుండె పోటు వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. జిమ్‌లో గుండెపోటు రావడం, వంటి వార్తలు వస్తున్నాయి..హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి అనేది ఒక వైద్య పరిస్థితి. ఇది జన్యుపరమైన వ్యాధి.ఈ స్థితిలో యువత తరచుగా ఆడుతూ, జిమ్ చేస్తూ గుండెపోటుతో మరణిస్తున్నారు. ఇది గుండె కండరాలు గట్టిపడటానికి కారణమయ్యే పరిస్థితి. సాధారణంగా ఇది పేలవమైన జీవనశైలి కారణంగా జరుగుతుంది. గుండె కండరాలు మందంగా ఉండడం వల్ల గుండెకు రక్తాన్ని పంప్ చేయడం కష్టమవుతుంది. గుండె గదుల గోడలు మందంగా, గట్టిపడతాయి. రక్త పరిమాణాన్ని తగ్గిస్తాయి.హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి పరిస్థితి ఉన్న కొందరిలో లక్షణాలు కనిపించవు. మరికొందరికి వ్యాయామం చేసేటప్పుడు లక్షణాలు కనిపించవచ్చు.కొందరిలో రక్తనాళం అప్పటికే గట్టిగా ఉన్నప్పుడు లక్షణాలు కనిపిస్తాయి. వారికి సాధారణంగా ఛాతీ నొప్పి లేదా శారీరక శ్రమతో అసౌకర్యం ఉంటుంది. గుండె కొట్టుకోవడం అసాధారణంగా మారుతుంది. విపరీతమైన అలసట ఏర్పడుతుంది. వారు స్పృహ కోల్పోయి ఎక్కడయినా పడిపోతారు. కానీ ప్రతిసారీ జన్యు పరంగా మాత్రమే గుండెపోటుకు కారణం కాదు. ఇతర కారణాలు కూడా ఉంటాయి. మధుమేహం ఇప్పుడు ప్రారంభ గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకంగా అభివృద్ధి చెందుతోంది. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీకు గుండె జబ్బులు వచ్చే అవకాశం లేనివారి కంటే 4 రెట్లు ఎక్కువ. అధిక రక్త చక్కెర స్థాయి మీ రక్తనాళాలను దెబ్బతీస్తుందనేది వాస్తవం. క్రమంగా, ధమనులలో కొవ్వు పేరుకుపోయే అవకాశాలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి ఇతర వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ రోజుల్లో అధిక రక్తపోటు సమస్య వృద్ధుల కంటే యువతలోనే ఎక్కువగా కనిపిస్తోంది. అధిక రక్తపోటు కారణంగా, గుండె కండరాలు మందంగా మారుతాయి, అది సరిగ్గా పనిచేయదు. ఇది రక్తనాళాన్ని కూడా దెబ్బతీస్తుంది, ప్రక్రియలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు ఆరోగ్యంగా ఉండవచ్చు. కానీ మీ బరువు అవసరమైన దానికంటే ఎక్కువగా ఉంటే, మీరు మీ అన్ని అవయవాలపై ఎక్కువ పని చేయడానికి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నారు. ఇందులో మీ హృదయం కూడా ఉంటుంది. మీరు వేగంగా లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం అలవాటు చేసుకోవడం వల్ల చాలా మంది లావుగా మారతారు. మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, నూనెలో వేయించిన పదార్థాలు తినడం ద్వారా రక్త నాళాలలో తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్ చేరడం వేగవంతం చేస్తుంది. అందుకే ఫైబర్ అధికంగా ఉండే పండ్లు , కూరగాయలు మీ ప్లేట్ లో ఎక్కువ భాగం ఉండేలా చూసుకోండి యువకులలో గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకం సిగరెట్. ధూమపానం చేయని వారితో పోలిస్తే రోజుకు ఒక ప్యాక్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుంది. సిగరెట్ పొగలోని రసాయనాలు రక్తం చిక్కగా, ధమనుల లోపల గడ్డలను ఏర్పరుస్తాయి. జిమ్, వ్యాయామం కూడా బాధ్యత వహిస్తాయి... చాలా మంది ప్రజలు తమ శరీర ఆకృతిని పొందడానికి జిమ్‌కు వెళ్తున్నారని భావిస్తారు, అయితే చాలా మంది జిమ్ ట్రైనర్‌లకు అర్హత లేదని కొట్టిపారేయలేము. వారికి ఆరోగ్య పరిస్థితి, వ్యాయామం గురించి తెలియదు. ప్రతిరోజూ ఎక్కువ జిమ్ చేయమని వారు మీకు సలహా ఇస్తున్నారు, ఇది మీకు సరికాదు.ఇదే కాకుండా, చక్కెర, సంతృప్త కొవ్వు , మీ గుండెకు హాని కలిగించే అనేక ఇతర టాక్సిన్స్ కలిగి ఉన్న అనేక ప్రోటీన్లను తీసుకోవాలని మీకు సలహా ఇస్తారు.ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ పరీక్షను పూర్తి చేయండి కుటుంబ చరిత్రను ఎప్పుడూ విస్మరించవద్దు.. జిమ్ మెంబర్‌షిప్‌ని మీ మెడికల్ టెస్ట్‌కి జత చేయాలి. అర్హత కలిగిన జిమ్ ట్రైనర్‌ని మాత్రమే ఎంచుకోండి.

# రాష్ట్రంలో మహిళా సాధికారతకు పెద్దపీట

- ■ సిద్ధమవుతున్న 22 మహిళా శక్తి భవనాలు
- ■ శిల్పారామంలో 106 స్టాళ్లతో ఇందిరా మహిళా శక్తి బజార్
- ■ తొలివిడతలో 1000 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు
- ■ మొదటి దశలో 150 బస్సుల కొనుగోలు
- ■ మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పం
- ■ రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



✍ **జయభేరి, హైదరాబాద్ నవంబర్ 21:**

రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో భాగంగా మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు, శిల్పా రామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ల ఏర్పాటు పనులు ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, 22 ఇందిరా మహిళ శక్తి భవనాల నిర్మాణం పనులు మొదులుపెట్టి, 8 మాసాలలో పూర్తి చేయాలనీ ఆదేశించారు.రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు 106 షాప్ లతో ఏర్పాటు చేస్తున్న ఈ బాజార్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, డిసెంబర్ మొదటి వారంలోగా ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ ఇందిరా మహిళా శక్తి బజార్లో నిత్యం వివిధ సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు చేయటానకి మహిళలకు ఆర్థిక చేయూతకై నగరంలోని ఐ.టి సంస్థలు, ఇతర ప్రముఖ వాణిజ్య, వ్యాపార సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో అద్భుతంగా పొదుపు సంఘాలను నిర్వహిస్తూ, అధిక మొత్తంలో డబ్బును పొదుపు చేసిన మహిళా సంఘాలచే బస్సులను కొనుగోలు చేయించి వాటిని టీ.ఎస్.ఆర్.టీ.సి ద్వారా నిర్వహించేందుకు తగు ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ సంఘాల ద్వారా మొత్తం 600 బస్సులను కొనుగోలు చేయించాలని, దీనిలో భాగంగా మొదటి దశలో 150 బస్సుల కొనుగోలును వెంటనే చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. ఈ బస్సుల నిర్వహణ భాద్యతలను ఆర్టీసీ చేపడుతుందని అన్నారు. వీటితో పాటు, మహిళా సంఘాల ద్వారా 4000 మేఘావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో 1000 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నామని వివరించారు. ఈ ప్లాంట్లను నీటిపారుదల శాఖ, దేవాదాయ, ఆటవీ శాఖలో నిరుపయోగంగా ఉన్న కాళీ భూములను లీజ్ పద్ధతిన సేకరించి ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలను కూడా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు అనంతరం వీటి నిర్వహణా భాద్యతలను తెలంగాణ రెడ్కో, విద్యుత్ డిస్కం లు చేపడుతాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టుల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలకు పెద్ద మొత్తం లో ఆదాయం లభిస్తుందని సి.ఎస్ తెలిపారు. రవాణా, రోడ్డు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, PCCF ఆర్.యం.డోబ్రియల్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎండోమెంట్స్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి అహ్మద్ నదీమ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, సెర్ప్ సీఈవో దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు అధికారులు బ్రతిమిలాడారు.. ఇప్పుడు మేము బ్రతిమిలడుతున్నం

- గ్రామంలో పెద్ద మనుషులు రాజకీయం చేసి గింత వరకు తెచ్చారు

**జయభేరి, సిద్దిపేట, గజ్వేల్, నవంబర్ 21 :**



కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులకు న్యాయం చేస్తామని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. మార్కుక్ మండలం కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులైన మామిడ్యాల గ్రామస్తులు గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ను కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ నిర్మాణానికి సహకరించిన మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణానికి మా భూములు మా ఇల్లులు తీసుకొని మాకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. గ్రామంలోని పెద్ద మనుషులు రాజకీయం చేసి మాకు ప్యాకేజీలు ఇల్లులు రాకుండా చేశారని తమ బాధను వ్యక్తం చేశారు.

మొన్న కొత్త లిస్టులో మా పేర్లు లేకుండా చేశారని గ్రామంలో భూములు పిల్లలు కోల్పోయిన వారికి ప్యాకేజీలు ఇవ్వకుండా వారి పార్టీకి సపోర్ట్ చేసిన వారికి ప్యాకేజీలు ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా మాకు రావలసిన ప్యాకేజీలను ఇప్పించాలని వారు తెలిపారు.

2017లో ఫైనల్ అయిన ప్యాకేజీ లిస్టును రాజకీయంగా మలుచుకొని గ్రామంలోని నాయకులు వారికి సంబంధించిన వారికి మాత్రమే ఇప్పించారని అన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అప్పటి ఆర్డిఓ విజయేందర్ రెడ్డి లు గ్రామ నాయకులకు సపోర్ట్ చేసి వారు ఎవరి పేరు చెప్తే వారికి ప్యాకేజీలు ఇప్పించారని అన్నారు.

ఇండ్లు కాలి చేసేటప్పుడు అధికారులు బ్రతిమిలాడారని ఇప్పుడు మేము బ్రతిమిలాడిన కనికరించడం లేదని అన్నారు. ఇప్పటికే ప్యాకేజీలు గాక చాలామంది చనిపోయారని, ఇక మేము కూడా చనిపోయే పరిస్థితి ఉందని తమ బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అర్హులమైన మాకు ప్యాకేజీలు ఇప్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిష్కారం చేస్తాం...**
**అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్**

అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలను త్వరలోనే ఇప్పిస్తామని జిల్లా కలెక్టర్ ముంపు గ్రామాల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఎవరు బాధపడొద్దు అని న్యాయంగా రాయవలసిన అందరికీ ఇస్తామని ఆయన అన్నారు.



## ఓవర్లోడ్ పబ్లిక్ తొ ఉన్న ఆటో లను సీజ్

**జయభేరి, దేవరకొండ :**

ఓవర్లోడ్ పబ్లిక్ తొ ఉన్న ఆటో లను సీజ్ చేసి కేసు రిజిస్టర్డ్ చేసినారు. దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆటోలు ఓవర్లోడింగ్ తొ కూలీలను నడిపితే అట్టి ఆటో లను సైజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుంది కావున ఆటో యజమానులు పరిమితిని మించి పబ్లిక్,కూలీలను ఎక్కించరాదు అని దేవరకొండ సీఐ తెలియజేసినారు.

## ఉత్తమ మెకానిక్ గా అవార్డు అందుకున్న ఉప్పల శ్రీనివాసులు



**జయభేరి, దేవరకొండ :**

ఆర్టీసీ నల్గొండ జిల్లా ఉత్తమ మెకానిక్ గా అవార్డు అందుకున్న ఉప్పల శ్రీనివాసులు (చంటి) నీ దేవరకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రత్యేకంగా అభినందించినారు అటు ఆర్టిసి వృత్తికి ఇటు ఆర్యవైశ్య సంఘం కు ఎనలేని సేవలు అందిస్తారని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు తెలియజేసినారు.

## రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ గా కావలి గ్రీష్మ



**జయభేరి, అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టారు కావలి గ్రీష్మ.తన కూతురు గ్రీష్మకు మాజీ స్పీకర్ ప్రతిభా భారతి అభినందనలు తెలిపారు.మహిళలకు, పిల్లలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని,నాకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ అన్న కు ధన్యవాదాలు తెలిపారు.ఒక మహిళ గా సోషల్ మీడియా పోస్టుల వల్ల ఎంతో ఆవేదన అనుభవించానని,ఈ పదవిలో ఉన్నంతకాలం ఎటువంటి స్వార్థం లేకుండా మహిళల అభ్యున్నతి కోసమే పని చేస్తానని,మహిళలపై దాడులు జరగకుండా ఉండేందుకే చంద్రబాబు నాయుడు ఒక మహిళను హోం మినిస్టర్ గా చేసారని,సోషల్ మీడియా ను దుర్వినియోగం చేస్తే ఈ కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.

# అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 21 :**



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కేరళ ప్రాంతంలో శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికై అయ్యప్ప మాల ధరించిన స్వాములకు గజ్వేల్ అయ్యప్ప దేవాలయంలో గురువారం గోపి గురుస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన దౌల్తాబాద్ మీటీవి భాస్కర్ గౌడ్ ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్, గోపి గురుస్వామి మాట్లాడుతూ శబరిమలైలో వెలసిల్లిన అయ్యప్ప దేవాలయాన్ని తలపించే విధంగా గజ్వేల్ పట్టణ కేంద్రంలో అయ్యప్ప దేవాలయం వెలసిల్లడం ప్రాంత భక్తులకు ఎంతో ప్రీతిపాత్యంగా ఉంటుందన్నారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు ఇట్టి దేవాలయాన్ని దర్శించుకోవడం ఎంతో పుణ్య భాగ్యమని అన్నారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములకు కలం పట్టి వార్తలు రాసే చేతితో అన్నప్రసాద బీక్ష పెట్టడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ వైస్ చైర్మన్ దుర్గం స్వామి గౌరవ అధ్యక్షులు మెట్టయ్య కార్యదర్శి బచ్చు రవి కోశాధికారి నారం రెడ్డి గురుస్వామి, తూము గోపి, గురుస్వాములు మధు గౌడ్, వెంకట్, శేఖర్, శాల గణేష్, కన్నస్వాములు, స్వామి గౌడ్, వర్ధన్, కొత్త పల్లి స్వామి, అయ్యప్ప మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజల సమస్యలుకు చెక్

- జీర్ణించుకోలేకపోతున్న భారాస, భాజపా
- సోషల్ మీడియా వేదికగా అన్ని అసత్య ప్రసారాలు
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 21 :**



రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజా సమస్యల ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ సింగారంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ పథకాల ప్రచార రథంను గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం సృష్టించిన సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. మొదటి నెలలోనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత గృహ విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, వరుసగా రైతు రుణమాఫీలను చేశారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఆలస్యం అవుతుందని ప్రజలు భావిస్తున్నారని, కానీ గత ప్రభుత్వం చేసిన అనవసర అప్పులతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధిక మొత్తంలో వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్యాకేజీలు ఇచ్చామని కెసిఆర్,కేటీఆర్, హరీష్ రావులు చెప్పుకుంటున్నారని,గత ఏడాదిగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నాయకులకు ముంపు గ్రామాల ప్రజల సమస్యలు అర్థమయ్యాన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగానే ఆర్అండ్ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా నర్సారెడ్డి తెలిపారు.

వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారంతో పాటు మరింత అభివృద్ధి చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా వరంగల్, వేములవాడ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు ప్రకటించి పనులు ప్రారంభించారని, గజ్వేల్లో కూడా ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న పథకాలను సాంస్కృతిక సారధి కళాకారులతో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎం సి డైరెక్టర్లు రమేష్ వహీద్, పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాముడు గౌడ్, నాయకులు శివారెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, జహీర్, గ్రామ అధ్యక్షుడు రాములు, రమేష్ రుద్రారం సత్యనారాయణ, లష్కర్ సత్తయ్య, గోపాల్ రెడ్డి, నర్సింలు, సాంస్కృతిక సారధి కళాకారులు శ్యామ్,రవి, ప్రకాష్,కనకయ్య, బిక్షపతి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్య కార్మికుల దినోత్సవం

- ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరణ
- ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలి - రాము ముదిరాజ్

**జయభేరి, నవంబర్ 21:**



ఉప్పర్ పల్లిలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పర్ పల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యులు, ఉమ్మడి శామీర్ పేట మండల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు కరకపట్ల రాము ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులు సంఘటితంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే ముదిరాజ్ కులస్తులు అన్నీ రంగాల్లో వెనుకబడి ఉన్నందున వీరిని బీసీ డీ నుండి బీసీ ఏ కేటగిరిలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్ పల్లి మత్స్య శాఖ ప్రధాన కార్యదర్శి మైనబోయిన శంకరయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు కట్టెల రవీందర్ ముదిరాజ్, వల్లపు రామ్ చందర్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ కుంట రమేష్ ముదిరాజ్, వల్లపు రాజు ముదిరాజ్, కట్టెల బాలకృష్ణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, గణేష్, శ్రీకాంత్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మత్స్యదినోత్సవ వేడుకలు

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 21 :**

గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్య సహకార సంఘం పల్లెపహాడ్ ఆధ్వర్యంలో మత్స్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం చేప ఆకారంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం పల్లెపహాడ్ అధ్యక్షుడు చింతకింది కనకయ్య మాట్లాడుతూ , మత్స్య సంపద దేవుడిచ్చిన వరం అని అన్నారు, ఇంత చక్కని కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, నాగరాజు, చింతకింది శ్రీనివాస్, నాగేష్, మధు, రమేష్,నర్సింలు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ దొరికితే ఇవ్వండి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 21:**

సోక్కం సురేష్ తండ్రి నరసింహులు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ముట్రాజ్ పల్లి నుండి గజ్వేల్ వస్తుండగా ఈనెల 10వ తేదీన పోయింది. ఆస్తి యొక్క గ్రామము ముట్రాజ్ పల్లి గజ్వేల్ మండలం సిద్దిపేట జిల్లాలో గల సర్వే నెంబర్ 986లో 240చ.గ గల ప్లాట్ గలదు. దయచేసి ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరని అలాగే ఈ 9949705771 నెంబర్ కు ఫోన్ చేయగలరని మనవి చేశారు.

## కార్మికుల సమస్యల లక్ష్యంగా మహాసభలు

- కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయండి



**జయభేరి, వర్గల్, నవంబర్ 21 :**

కార్మికులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనవరి 4, 5 వ తేదీలలో సిద్దిపేటలో జరిగే తెలంగాణ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటిపల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. వర్గల్ మండలం గౌరారంఓ ఫంక్షన్ హాల్లో యూనియన్ అధ్యక్షుడు సతీశ్ అధ్యక్షతన గౌరారం,మర్కూక్ సెక్షన్ల కమిటీ సమావేశంలో వారు పాల్గొన్నారు. మహాసభలో కార్మికుల సమస్యలపై దృష్టి సారించేందుకు కార్మికులందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని పెద్దసంఖ్యలో కార్మికులు మహా సభలకు తరలివెళ్లాలన్నారు.

## పీజీ కోర్సులకి స్పాట్ అడ్మిషన్ లు

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 21 :**

స్థానిక గజ్వేల్ బాలుర హబ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (CoEd) లో P.G. కోర్సులకి ఈనెల 25వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో M.A. తెలుగు, M.A. ఎకనామిక్స్ మరియు M.Com. సబ్జెక్టులలో PG కోర్సులు కలవు అని. 55% మార్కులతో డిగ్రీ పాసైన విద్యార్థులు ప్రవేశానికి అర్హులు అని తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్, మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు,మూడు ఫోటోలతో 25.11.2024 తేదిన కళాశాలలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలియజేశారు.

## పెళ్లిరోజు సందర్భంగా వృద్ధమాతలకు భోజనాలు



**జయభేరి, దేవరకొండ :**

వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు సముద్రాల వెంకటేశ్వర్లుశ్రీదేవి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వృద్ధ మాతలకు భోజనాలు పాలు పండ్లు వెంకటేశ్వర్లు శ్రీదేవి దంపతులు అందజేసినారు. వృధా ఆశ్రమం అధ్యక్షురాలు సంధ్యారెడ్డి మాట్లాడుతూ.. పుట్టినరోజు పెళ్లిరోజు లకు అనవసరంగా వృధాగా ఖర్చు పెట్టేయడం కాకుండా వృద్ధులకు బీదవారికి తమ వంతు సహాయం చేయాలని ఆలోచన వచ్చినందుకు ఆ దంపతులకు ఎప్పుడు మంచి జరగాలని ఆశీర్వదించినారు. ప్రతి ఒక్కరులో సేవా దృక్పథం పెంపొందాలని కోరినారు.



## నివాళులార్పించిన

■ మున్సిపల్ చైర్మన్ సోదా అనితా రామకృష్ణ

**జయభేరి, పరకాల, నవంబర్ 21:**
పరకాల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో దుబాసి మెట్టయ్య నిన్నటి దినమున అనారోగ్యంతో మరణించగా గురువారం వారి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించి వారి అంత్యక్రియలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరమార్శించినారు. సభ్యులను పరామర్శించి ఓదార్చిన వారిలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, ఏకు రాజు, మల్యాక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మాజీ ఎంపిటిసి కొత్తపెల్లి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, గూడెల్లి సదానందం, బొచ్చు మోహన్, యూత్ నాయకులు మచ్చ సుమన్, నాయకులు మునుగంటి విష్ణు, సోషల్ మీడియా ఇన్చార్జి రెండో వార్డ్ బొచ్చు జెమిని, మంద వెంకటేష్, చెరుపల్లి అరుణ్, మంద శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఈత పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



**జయభేరి, పరవాడ:**
గత నెల స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో నర్సరావు పేట పల్నాడు లో జరిగిన రాష్ట్ర స్థాయి ఈత పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన జి.ధార్మిక, స్మృతి రాణి, జి. రోషిణి, తేజ రెడ్డి లు జాతీయ స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి 30వరకు గుజరాత్ (రాజకోట్ )లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనచున్నారని ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీ ఈ ఓ కె. నిశాంత్ కోచ్ హరినాథ్ రెడ్డి కి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యుత్ సామర్థ్య పోటీలు నిర్వహణ



**జయభేరి, పరవాడ:**
పరవాడ ఎన్టీపీసీ సింహాద్రి ఆధ్వర్యంలో గురువారం దీపాంజలినగర్‌లో ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ పాఠశాలలకు చెందిన 110 మంది ప్రతిభావంతులైన విద్యార్థులతో రాష్ట్ర స్థాయి రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యుత్ సమర్థ్యం పై పోటీలు.సింహాద్రి ప్రాజెక్ట్ హెడ్ సమీర్ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులను ఆవిష్కరణ మరియు స్థిరమైన అభ్యాసాలను స్వీకరించమని ఈ ప్రతిష్టాత్మకమైన ఈవెంట్‌కు పాఠశాల స్థాయిలో ఎంపికైన తమ సృజనాత్మకత మరియు ఉత్సాహాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు A మరియు B గ్రూపులుగా విభజించారు. ఈ పోటీలలో హాజరైన వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు, 20 కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. యువత ప్రతిభను ప్రోత్సహించడంలో మరియు స్థిరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఎన్టీపీసీ సింహాద్రి యొక్క నిబద్ధతను ఈ చొరవ ప్రతిబింబిస్తుందని పలువురు కొనియాడారు.

## ప్రైవేట్ ఇంటర్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి

■ నాయకులు ఇంటర్ విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందజేత
■ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి



**జయభేరి, హనుమకొండ, నవంబర్ 21:**
ఇంటర్ పరీక్ష ఫీజు పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ ఫీజులను వసూలు చేస్తున్న హనుమకొండ నగరంలోని ప్రవేటు జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రైవేటు కాలేజీలు ఫీజు మొత్తం చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని, లేకుంటే తీసుకోమని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటికే 80% ఫీజులు చెల్లించిన తల్లిదండ్రులను మొత్తం ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని, విద్యా సంవత్సరానికి ముగింపుకు ఇంకా సమయం ఉన్న మొత్తం ఫీజులు కట్టాలని వేధించడం సరికాదని, గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంకా పంట చేతికి రాలేదని అమ్మిన పంటకు డబ్బులు రాకపోవడం వల్లే ఫీజులు చెల్లించలేకపోతున్నారని, ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకోకుండానే ప్రైవేటు కాలేజీలు ధనార్జనే ధ్యేయంగా అవకాశాన్ని అదునుగా చేసుకొని ఫీజులు కట్టాలని వేధించడం మానుకోవాలని, పరీక్ష ఫీజు పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ, విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీ పై, చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# ప్రతి మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 21:**
ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని, ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సంగెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహన్ని మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల తో పాటు వారి బృందం గురువారం సందర్శించారు. వసతి గృహాన్ని కలియ తిరిగి పరిశీలించారు. సంగెం మండల కేంద్రానికి విచ్చేసిన మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల తో పాటు వారి బృందానికి మండల సమైక్య నాయకులు స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మండల కేంద్రం లోని శాంతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమేకాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అందుకు మహిళల భాగస్వామ్యం అవసరమని అన్నారు.
సంగెం, గీసుకొండ మండలాలకు ఒకటి, ఆత్మకూర్, దామెర మండలాలకు ఒకటి మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ భాబుని ఆడిగిన వెంటనే ఆ శాఖా సీఈఓ శ్రీమతి సీతతో పాటు వారి టీం ను పంపి పరిశీలనకు రావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబుకి ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారు.
మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల మాట్లాడుతూ.. మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాలను పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విజన్ చాలా బాగుందని పట్టుదలతో పని చేసే మంచి నాయకుడు ఉండడం ఈ ప్రాంత మహిళల అదృష్టం అని అన్నారు.

# ఘనంగా మైలపల్లి అప్పన్న అయ్యప్ప మహా పడిపూజ

**జయభేరి, పరవాడ:**




పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలో 18 కలశాల అయ్యప్ప స్వామి మహాపడి పూజా,అచ్యుతాపురం మండలం , పూడిమడక శర్మ ,గురు స్వామి మరియు పీఠం గురు స్వామి ,పెంటారావు వారి ఆధ్వర్యంలో పరవాడ మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న గరుస్వామి వారి 18 పడి సందర్భంగా బుధవారం రాత్రి పెట్టుకున్న అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా జరిగింది.అరటిడొప్పలతో తన పీఠం స్వాముల సహాయంతో అయ్యప్ప సన్నిదానాన్ని, పడిమెట్లను ఏర్పాటు చేసి రక రకాల పుష్పాలతో సన్నిదానాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి అందులో శివ పార్వతులు, గణేష్, సుబ్రమణ్యస్వామి, లక్ష్మీ దేవి, అయ్యప్ప స్వామి విగ్రహాలను ప్రతిష్ట చేసి కుందులతో దీపారాధన,నైవేద్యాలను సమర్పించి అయ్యప్ప శరణుఘోషలతో గురుస్వామిలతో మంత్రోశ్చరణలతో సన్నిదానంలోని దేవతా మూర్తులకు పూజపెట్టిన పీఠాధిపతి అప్పన్న స్వామితో పుష్పాలతో అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప విగ్రహానికి పెరుగు, నెయ్యి,తేనె, పంచదార, గంధం, పసుపు, కుంకుమ, విభూది, నారికేల జలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం సన్నిదానంలో ప్రతిష్టించిన దేవతామూర్తుల భక్తి గీతాలను అయ్యప్ప మాలధారకులు హుషారుగా ఆలపించారు. చివరగా నక్షత్ర హారతిని వెలిగించి అయ్యప్పకు సమర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహారం(సద్ది) ను స్వాములు బెత్తాయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు, మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, ఎంపిటీసి అర్జిల్లి దేవిరవి, మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, వైస్ ప్రెసిడెంట్ సూరాడ పెంటయ్య, కదిరి గురునాధ్, మైలపల్లి అప్పన్న స్వామి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నో పిల్లలు.. నో డేటింగ్

### నో మగవారు అంటున్న అమెరికన్లు ఫోర్ బి, ఉద్యమము

అమెరికా ఫోర్ బి ఉద్యమము ఏమిటి... దీని వల్ల ఏమి జరుగుతుంది... మూలాలు ఎక్కడ... ఇది దక్షణ కొరియలో జరుగుతున్న ఫోర్ బి ఉద్యమము. మీ టూలో పుట్టింది. దక్షణ కొరియ ఫెమినిస్టులు మొదలుపెట్టిన ఈ ఉద్యమము, అసలు ఏమిటి ఫోర్ బి అంటే... ఈ మీ టూ అనే ఉద్యమము నుండి ఫోర్ బి పుట్టిందని, ఆ దేశాలలో బాష ఈ విధముగా ఉంది,వి హాన్ అనగా... నో మ్యారేజ్, వి యెనే అనగా... నో డేటింగ్ అని, వి చుబ్సన్ అనగా... అక్కడి భాషల్లో నో పిల్లలు అని అర్థమట... అయితే మొత్తము మీద దక్షణ కొరియాలో జరిగిన ఉద్యమము పెరిగి పోయింది.



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 21:**
ఆమెరికా ఎలక్షన్లో ట్రంపు మాట్లాడిన విషయాలు గెలిచాక అబార్షన్ విషయాలు అక్కడి స్టేట్ లకు వదిలేస్తామని చెప్పడము మరియు,అమెరికాలో ఫోర్ బి, మహిళలు వారు వ్యతిరేకించిన, ట్రంపు గెలవడం ఒక కారణముగా కూడా చెప్పచ్చు అంటున్నారు, అబార్షన్ హక్కులను తొలగిస్తాము అన్న ఒక, ఆలోచనా, అమెరికాలో కూడా ఊహించని విధముగా, మనస్ఫూర్తిగా ఆడవారు ఉద్యమము చేస్తున్నారని, ఈ ఉద్యమము ముందు ముందు ఎక్కడికి ఎటు తీసుకెలుతుంది, అన్నది ప్రశ్ననే, అయితే యితర, దేశాల ప్రభావము, మన దేశాల మీద ఎప్పుడన్నా పొడ చూపిందా, ఒకప్పటినుండి, ఎప్పుడయితే గూగుల్ ఇంటర్ నెట్ ఎంటర్ అయిందో, ఇంగ్లీష్ వచ్చిన యువకులు, యితర ప్రపంచ దేశాలలో ఇంగ్లీష్ బాషా అందరికి యువతకు వస్తుంది, ఎక్కడయినా మన దేశములో ఇంగ్లీష్ మొదటగా ప్రతీ ఇంట్లోకి వచ్చేసింది, ఇది మొదటి పరాయి దేశపు పలుకు, అయితే అక్కడి దేశాల ప్రభావము, మన దేశం యువత మీద కూడా పొడ చూపిందా, అన్నట్టుగా యువకుల స్టయిల్ మాట విలాసాలు ఇలా ఉంటూ ఇప్పటి మన దేశములో యువత, కొందరు గ్రూపులుగా కొన్ని రోజుల క్రితమే, గుస గుస లు పెడుతున్నారని, ఏమిటి అది అంటే, పెళ్లి ఎందుకు, పెళ్లి వల్ల, వెనుకటి వారు, ఇప్పటి తల్లి తండ్రి, వారు పడే బాధలు చూసి, పెళ్లి చేసుకుంటే, కుటుంబములోని కష్టాలు బాధలు, డబ్బుల యిబ్బంది గొడవలు ఇవ్వన్నీ, పరిస్థితులు మన దేశపు యువకుల్లో, ప్రతి కుటుంబములో ఏదో విధముగా, ఇబ్బంది పడుతున్నారని,గుస గుస పెడుతుండ్రా,ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలన్నా, ఎన్నో డబ్బులు ఖర్చులు అవుతాయని, కాబట్టి పెళ్లి అనేది ఆలోచిస్తే,ఎవరికీ నష్టము ఉండదని, ఈ గుస గుసలు వినిపిస్తున్నాయని కొందరి ఆలోచన, యువత మార్గము, చదువులో స్పీడ్ గా ఉన్నా, ఈ గుస గుసలు, సైకోలాజికల్ గా యువతి యువకులు, వారి పరిస్థితుల ప్రభావమును బట్టి ఆలోచిస్తున్నారా అని ఒక ఆలోచనా, ఆ అమెరికా దేశాల ఉద్యమాలు చూస్తే, కొద్దిల ఎవరివల్ల ఎవరికీ నష్టము అని ఆలోచిస్తున్నారా, అని తెలుస్తున్నది, అక్కడి దేశాలు అమెరికా దక్షణ కొరియా చూస్తే, మగవాళ్ళ పెత్తనము, పిల్లలను కనడము, శరీరాన్ని యిబ్బంది పెట్టడము, ఒక్కో సారి పిల్లలు పుట్టే సమయములో ప్రమాదము జరుగచ్చు, కాబట్టి ఇలాంటి ఇబ్బందులు మహిళా ఎందుకు ఏదుర్కోవాలి అనే ఆలోచన అక్కడి దేశములో కలిగిందా అని చెప్పకనే తెలుస్తుంది. మగవారు అవసరము లేదు అని కరా కండిగా అక్కడి అమెరికా దేశాలు చెబుతున్నాయి.
ఇక్కడ మన దేశములో యువతి యువకులు, పెళ్లిళ్లు వద్దు అని వారి ఆర్థిక పరిస్తుతులను బట్టి ఆలోచిస్తున్నారు అని,కొందరి హోటల్ లాంటి ప్రదేశాల్లో గుస గుసలు పెడుతున్నట్టు వినస్తుంది, ఇలా మన దేశములో అక్కడి దేశాల ఉద్యమాల వలన ఎలాంటి ఊహలు వీరికి కలుగచ్చు, ఏమన్నా, వీరి మీద ప్రభావము పడే అవకాశము ఉంటదా అని, కొందరి పెద్దల ఆలోచన... కాబట్టి మన దేశములో యువతి యువకులు, ఎలాంటి ఆలోచనలో వెళుతున్నారు అన్నది కూడా సర్కారు ఒక సర్వే చేస్తే బాగుండునేమో అని కొందరి జ్ఞానుల ఆలోచన, మరి యువతి యువకులు మౌనముగా తీసుకునే నిర్ణయాలు, ఇతర దేశాల మాటలు ఉద్యమాలు యువతి యువకుల మీద ప్రభావము, చూపకుండా, సైకోలాజికల్, తప్పక మన సంస్కృతీ వివరాలు చెబుతూ బలపరచాలి, పరాయి దేశాల విదానాలు ఒక్క అక్షరము కూడా వీరి మెదడులోకి వెళ్లకుండా అందరు యువతి యువకుల భవిష్యత్తు గురించి మొదలే మనము జాగ్రత్త పడాలని కొందరి మేధావుల ఆలోచన...

# అమెరికాలో లేడీ టీచర్ల అఘాయిత్యాలు

■ 30 ఏళ్లు జైలు శిక్ష

**జయభేరి, న్యూయార్క్, నవంబర్ 21:**
అమెరికాలోని మేరీ ల్యాండ్ రాష్ట్రంలో ఓ కోర్టు టీచర్ గా పని చేస్తున్న సమయంలో మైనర్ స్టూడెంట్ తో అదే పనిగా శృంగారానికి ప్రేరేపించిన కారణంతో ముప్పై ఏళ్ల జైలు శిక్ష విధింది. మేరీల్యాండ్ లోని ఓ స్కూల్ లో పని చేస్తున్న మెలిస్సా మారీ కర్టీస్ తన క్లాస్‌లోని ఓ విద్యార్థితో లైంగిక సంబంధం పెట్టుకుంది. అమెరికా చట్టాల ప్రకారం మైనర్లను సెక్స్ కు ప్రోత్సహించడం చట్ట విరుద్ధమే కాదు తీవ్రమైన నేరం కూడా. ఈ విషయంపై ఫిర్యాదులు రావడంతో 2015లోనే కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. విచారణలో కర్టీస్ చేసింది నిజమేని తేలడంతో తాజాగా శిక్ష విధించారు. ఆమెకు 30 ఏళ్ల శిక్ష విధించారు. టీచర్ సెక్స్‌కు ప్రేరేపించిన విద్యార్థి కూడా తనతో ఆ టీచర్ వ్యవహరించిన విధానాన్ని కోర్టులో చెప్పారు. ఈ ఘటన జరిగినప్పుడు బాధితుడు అయిన విద్యార్థికి 14 ఏళ్లు మాత్రమే. నిందితురాలు అయిన కర్టీస్ వయసు 22 ఏళ్లు. ఒక్క సారి కాకుండా కొన్ని నెలల పాటు ఈ లైంగిక దాడి జరిగింది. శృంగారం కోసం విద్యార్థిని పలు చోట్లకు తీసుకెళ్లింది. ఒక్కో సారి స్కూల్‌తో పాటు తన కారు అలాగే తన ఇంటికి కూడా పలుమార్లు తీసుకెళ్లింది. శృంగం సమయంలో విద్యార్థికి అల్కాహాల్‌తో పాటు డ్రగ్స్ కూడా ఇచ్చేదని కోర్టులో నిరూపితమయింది. ఇలా మొత్తం ఇరవై సార్లు చేసినట్లుగా గుర్తించారు . ప్రస్తుతం కర్టీస్ వయసు 31 ఏళ్లు.గతంలో ఆమె ఏడాది పాటు జైల్లో ఉన్న తరవాత బయటకు వచ్చారు. అప్పటి నుంచి జరుగుతున్న విచారణలో తాజాగా మొత్తం నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో శిక్షను అమెరికా కోర్టు ఖరారు చేసింది. అమెరికాలో విద్యార్థులపై ఇలా లైంగిక దాడులు చేసేవారిలో మహిళా టీచర్లే ఎక్కువగా ఉంటున్నారు. వారిపై కేసులు నమోదు అవుతున్నాయి. కఠిన చర్యలు తీసుకుంటున్నా ఇలాంటి కేసులు పెరుగుతూండటం అమెరికా సమాజంలో ఆందోళనకు కారణం అవుతోంది. అమెరికా స్కూళ్లలో ఆడపిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాల అన్నా అబ్బాయిలపై టీచర్లు చేస్తున్న ఘోరాలే హైలెట్ అవుతూండటంతో అమెరికాలో మారుతున్న సామాజిక , నేర పరిస్థితులకు అద్దం పడుతున్నాయన్న వాదన వినిపిస్తోంది. ఇటీవల ఓ టీచర్ తన స్టూడెంట్స్ ను లైంగికంగా వేధిస్తూ దొరికిపోవడంతో ఆమెను అరెస్టు చేసి జైలుకు పంపారు.

# జగన్ ఒక్కసారి కూడా సమీక్ష జరపలేదు

■ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది
■ గంజాయి, బ్లేడ్ బ్యాచ్ పై ప్రశ్నలకు అనిత సమాధానాలు



ఐదేళ్ల వైసీపీ పాలనలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఏపీ హోం మంత్రి అనిత విమర్శించారు. ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు, వారిని కట్టడి చేసేందుకు తీసుకున్న చర్యలపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు అనిత సమాధానమిచ్చారు. ఐదేళ్లలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ పై జగన్ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదని... దీంతో దుండగులు రెచ్చిపోయారని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఏడు సార్లు సమీక్ష నిర్వహించారని తెలిపారు. గంజాయి కట్టడికి చర్యలు చేపట్టామని... ప్రత్యేక టాస్క్ ఫోర్స్, సబ్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఐదు నెలల్లో 25 వేల కిలోల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. గంజాయిని సాగు చేసినా, తరలించినా పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నట్టు చెప్పారు. వారి ఆస్తులు సైతం జప్తు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... గంజాయిని కట్టడి చేసే అంశంపై ప్రత్యేక చర్చను నిర్వహించాలని స్పీకర్ ను కోరారు. ఈ సమావేశాలు లేదా వచ్చే సమావేశాల్లోనైనా చర్చిద్దామని చెప్పారు.




# శ్రీలీల ఐటం సాంగ్ 'కిస్సిక్' ఎప్పుడంటే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన పుష్ప సినిమాలో 'ఊ అంటావా మావా..' సాంగ్ ఓ రేంజ్‌లో హిట్టయింది. ఈ ఐటం సాంగ్‌లో సమంత తన స్టెప్పులతో, హావభావాలతో అదరగొట్టేసింది. ఈసారి ఆ జోష్ ఏమాత్రం తగ్గకుండా పుష్ప 2లో మరో ఐటం సాంగ్ ప్లాన్ చేశారు. సమంత స్థానంలో డ్యాన్స్ క్వీన్ శ్రీలీలను తీసుకున్నారు. తాజాగా ఈ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించారు. కిస్సిక్ పేరుతో రానున్న ఈ పాట నవంబర్ 24న రాత్రి 7.02 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. అందులో బన్నీ నడుముపై శ్రీలీల వయ్యారంగా వాలింది. పోస్టరే ఇలా ఉంటే పాట ఇంకెంత బాగుంటుందో అని ఫ్యాన్స్ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ సాంగ్ కోసం శ్రీలీల రూ.2 కోట్ల పారితోషికం తీసుకుందని ఫిల్మీ దునియాలో టాక్! ఇకపోతే సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న పుష్ప 2: ద రూల్ డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.





# రిస్క్ చేసి ఓడిపోయావా?

వర్కవుట్లతో శారీరకంగా.. జీవితంలో ఎదురైన అనుభవాలతో మానసికంగా స్ట్రాంగ్ అయ్యింది సమంత. ఈ మధ్య కొన్ని వేదికలపై ఆమె మూర్తీభవించిన ఆత్మవిశ్వాసంతో కనిపించింది. ఇన్‌స్టా ద్వారా తన ఫొటోలతో సందడి చేయడమేకాక, అప్పుడప్పుడు సాటి స్త్రీలను చైతన్యవంతుల్ని చేసేలా పోస్టులు పెడుతూ తనలోని స్త్రీవాదాన్ని చాటుతుండటం సామ్ స్పెషాలిటీ. తాజాగా ఇన్‌స్టాలో తను ఓ పద్యాన్ని షేర్ చేసింది. 'మిమ్మల్ని అందరూ నిందిస్తున్నప్పుడు.. మీరు తలెత్తుకొని నిలబడితే.. పురుషులంతా మిమ్మల్ని అవమానించినప్పుడు.. మిమ్మల్ని మీరు నమ్మితే..' అంటూ ఈ పద్యం మొదలైంది. 'రిస్క్ చేసి ఓడిపోయావా!?.. కొత్త ప్రయాణం మొదలుపెట్టు. అంతేకానీ ఓటమి గురించి ఆలోచిస్తూ కూర్చోకు. హృదయాన్ని కఠినం చేసుకో.. సుదీర్ఘ ప్రయాణంకై ధైర్యంగా కదులు.. నీ దగ్గర ఏమీ లేనప్పుడు సంకల్పమే నిన్ను నడిపిస్తుంది. అప్పుడు నిన్ను నిందించేవారికి సైతం సమాధానం చెప్పొచ్చు.' అంటూ సాగిన ఈ పద్యాన్ని పోస్ట్ చేసి, దీన్ని అందరితో పంచుకోవాలని ఉందని క్యాప్షన్ జతచేసింది సామ్. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పద్యం బాగా వైరల్ అవుతున్నది.

# బుజ్జి తల్లి వచ్చేసింది

అక్కినేని హీరో నాగచైతన్య నటిస్తోన్న చిత్రం తండేల్. మత్స్యకారుల బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. నేచరల్ బ్యూటీ సాయిపల్లవి ఈ మూవీ హీరోయిన్‌గా కనిపించనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి బుజ్జితల్లి అంటూ సాగే క్రేజీ సాంగ్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సాంగ్ లవ్ అండ్ ఎమోషనల్ ఫీలింగ్స్‌తో కనెక్ట్ అయ్యేలా రూపొందించారు. హీరో తన బాధలో ఉన్న ప్రియురాలిని ఓదార్చడానికి ప్రయత్నిస్తున్నప్పుడు కథలో కీలకమైన సమయంలో ఈ సాంగ్ వస్తుంది. సింగర్ జావెద్ అలీ ఆలపించిన ఈ సాంగ్ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించగా.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతమందించారు. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మించిన ఈ చిత్రం.. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని డి మచ్చిలేశం గ్రామంలో జరిగిన యధార్ధ సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నారు. కాగా.. తండేల్ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



రౌడీ హీరో విజయ్ దేవరకొండ సాహిబా అనే మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించాడు. విడుదలైన కొన్ని రోజుల్లోనే ఈ సాంగ్ యూట్యూబ్‌లో కోటికి పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. ఈ సాంగ్ ప్రమోషన్స్‌లో భాగంగా విజయ్ తన రిలేషన్‌షిప్ స్టేటస్ బయటపెట్టాడు. తాను సింగిల్ కాదని ఒప్పేసుకున్నాడు. విజయ్ మాట్లాడుతూ.. నాకు 35 ఏళ్లు వచ్చాయి. ఇంకా సింగిల్‌గా ఉన్నానని ఎలా అనుకుంటున్నారు.

**ప్రేమ గురించి తెలుసు**

ప్రేమ విషయానికి వస్తే.. ఒకరి ప్రేమ పొందితే ఎలా ఉంటుందో తెలుసు.. ఒకర్ని ప్రేమిస్తే ఎలా ఉంటుందో తెలుసు. షరతుల్లేని ప్రేమ గురించి నాకు తెలియదు. నా ప్రేమ మాత్రం అంచనాలతోనే ఉంటుంది. నాది అన్‌కండిషనల్ లవ్ కాదు అని తెలిపాడు. విజయ్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. అతడు రష్మిక కోసమే చెప్తున్నాడంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

**రష్మికతో లవ్!**

కాగా విజయ్‌రష్మిక చాలాకాలంగా ప్రేమలో ఉన్నారు. కానీ అది బయటకు చెప్పడానికి మాత్రం ఇష్టపడటం లేదు. అయితే పండగలు, వెకేషన్స్ అప్పుడు మాత్రం ఒకే చోట ఫోటోలు దిగి వాటిని నెట్టింట్లో వదిలి తాము కలిసే ఉన్నట్లు హింట్లిస్తుంటారు.




# 50ఏండ్ల పండగ

అగ్ర నటుడు మోహన్‌బాబు నటుడిగా 50ఏళ్లు పూర్తి చేసుకున్నారు. శోభన్‌బాబు హీరోగా వచ్చిన 'కన్నవారి కలలు'(1974) నటుడిగా ఆయన తొలి సినిమా. ఈ సినిమాలో ఓ చిన్న పాత్ర పోషించారాయన. ఆ తర్వాత దర్శకరత్న దాసరి నారాయణరావు దగ్గర సహాయ దర్శకుడిగా పనిచేసి, ఆయన దర్శకత్వంలోనే వచ్చిన 'స్వర్గంనరకం'(1975)తో హీరోగా మారారు. అప్పట్నుంచి మోహన్‌బాబు వెనుదిరిగి చూసుకోలేదు. విలన్‌గా దశాబ్దానికి పైగా తిరుగులేని ప్రస్థానాన్ని సాగించారు. 1982లో లక్ష్మీప్రసన్న పిక్చర్స్‌ని స్థాపించి 'ప్రతిజ్ఞ' చిత్రంతో నిర్మాతగా మారారు. ఆ తర్వాత అదే సంస్థలో 75 చిత్రాలను నిర్మించారు. అటు హీరోగా, ఇటు విలన్‌గా, మరోవైపు కమెడియన్‌గా రకరకాల పాత్రలు చేస్తూ వెర్సటైల్ ఆర్టిస్టుగా గుర్తింపు తెచ్చుకుంటూ, నిర్మాతగా కూడా దూసుకుపోతున్న మోహన్‌బాబుకు 'అల్లుడుగారు'(1990) హీరోగా తొలి బ్రేక్ ఇచ్చింది. అసెంబ్లీరౌడీ, రౌడీగారిపెళ్లాం, అల్లరిమొగుడు, బ్రహ్మ, సోగ్గాడిపెళ్లాం ఇలా వరుస విజయాలతో 'కలెక్షన్ కింగ్'గా అవతరించారాయన. 1995లో వచ్చిన 'పెదరాయుడు'తో ఇండస్ట్రీ హిట్‌ని అందుకున్నారు. తెలుగు సినిమాకే కాకుండా, శ్రీవిద్యా నికేతన్ ద్వారా విద్యారంగానికి చేసిన సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం నుంచి 2007లో పద్మశ్రీ అందుకున్నారు. 2016లో ఫిల్మ్‌ఫేర్ జీవిత సాఫల్య పురస్కారాన్ని స్వీకరించారు. సినీ కళాకారుడిగా 50ఏండ్లు మోహన్‌బాబు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన తనయుడు మంచు విష్ణు ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించనున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com